RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

బాసర అడ్మిషన్లకు నోటిఫికేషన్ 2

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 56 | మార్చి 14 శనివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 56 | March 14 Saturday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |

## స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు



**హైదరాబాద్ జనసంఘర్షణ**
గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిల వద్ద ఊగిసలాడిన పసిడి ధరలు తాజాగా స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో దేశీయ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం బంగారం, వెండి రేట్లు కిందకు దిగివచ్చాయి. తాజా మార్కెట్ వివరాల ప్రకారం, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ. 980 మేర పతనమై ప్రస్తుతం రూ. 1,61,240 వద్ద కొనసాగుతోంది. అదేవిధంగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 900 తగ్గి రూ. 1,47,800 కు చేరింది. బంగారంతో పాటే వెండి కూడా స్వల్పంగా దిగొచ్చింది. కిలో వెండిపై రూ. 100 తగ్గడంతో ప్రస్తుతం మార్కెట్‌లో ధర రూ. 2,79,900 గా ఉంది. బంగారం ధరలు గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు (ప్రాఫిట్ బుకింగ్) మొగ్గు చూపడమే ఈ ధరల తగ్గుదలకు ప్రధాన కారణమని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# భవిష్యత్ తరాల కోసమే మూసీ అభివృద్ధి

**'మూసీ ఇన్వైట్స్'లో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ**



**హైదరాబాద్ జనసంఘర్షణ:**
మూసీ నది ప్రక్షాళన మరియు అభివృద్ధిని ఒక బాధ్యతగా తీసుకున్నామని, దీనిపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సలహాలు ఇచ్చేందుకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత రెండేళ్లుగా నిపుణులతో చర్చించి ఈ బృహత్తర ప్రాజెక్టును రూపొందించామన్నారు. మూసీ పునరుజ్జీవం కోసం 20 టీఎంసీల గోదావరి జలాలను తరలించే పనులు ప్రారంభించామని, ఇందులో 2.5 టీఎంసీలను నదిలో నిరంతరం ప్రవహించేలా చూస్తామని వెల్లడించారు. నదీ పరీవాహక ప్రాంతాల ఆక్రమణల వల్ల వరదలు వచ్చి సామాన్య ప్రజలు నిరాశ్రయులవుతున్నారని, మూసీని ప్రక్షాళన చేయకపోతే నల్గొండ ప్రజలు

➤ మిగతా 2వ పేజీలో..

## దేశంలో గ్యాస్ కొరత లేదు

**ప్యానిక్ బుకింగ్స్ వద్దని కేంద్రం స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ జనసంఘర్షణ:** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా ఎల్‌పీజీ సరఫరాపై వస్తున్న ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. దేశంలో గ్యాస్ కొరత లేదని, ప్రజలు భయాందోళనతో ముందస్తు బుకింగ్స్ (ప్యానిక్ బుకింగ్) చేయాల్సిన అవసరం లేదని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. గృహ అవసరాలకు పైపుల ద్వారా సహజ వాయువు (పీఎన్‌జీ), కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ) సరఫరాకు ఎటువంటి అంతరాయం ఉండబోదని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఆసుపత్రులు, హాస్టళ్లకు ఎల్‌పీజీ సరఫరాలో తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. గడిచిన కాలంతో పోలిస్తే దేశంలో ఎల్‌పీజీ ఉత్పత్తి 40 శాతం పెరిగిందని, పెట్రోల్, డీజిల్ నిల్వలు కూడా అన్ని

➤ మిగతా 2వ పేజీలో..

## తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

- గ్యాస్ కొరతపై ఆందోళన వద్దు:
- మంత్రి ఉత్తమ్ స్పష్టీకరణ



**హైదరాబాద్ జనసంఘర్షణ**
అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడిందంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో కలెక్టర్లు, ఎస్పీలు మరియు పోలీస్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.

➤ మిగతా 2వ పేజీలో..

## నేటి నుంచి తెలంగాణలో పదో తరగతి పరీక్షలు

**భారీ ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ**



**హైదరాబాద్ జనసంఘర్షణ:**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షల కోసం విద్యాశాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,676 కేంద్రాలలో 5,28,239 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో రెగ్యులర్ విద్యార్థులతో పాటు గతంలో ఉత్తీర్ణత సాధించని వారు కూడా ఉన్నారు. పరీక్షలు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12:30 గంటల వరకు కొనసాగుతాయి. నిబంధనల ప్రకారం ఐదు నిమిషాల ఆలస్యాన్ని మాత్రమే అధికారులు అనుమతిస్తారు కాబట్టి, విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకోవాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ సూచించారు.

➤ మిగతా 2వ పేజీలో..

## యుద్ధ తీవ్రతపై ఆందోళన

**పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ చర్చలు**



**న్యూఢిల్లీ జనసంఘర్షణ:**
పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మరియు అమెరికా దేశాల మధ్య కొనసాగుతున్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని, అక్కడ రోజురోజుకూ పెరుగుతున్న యుద్ధ తీవ్రత పట్ల తన లోతైన ఆందోళనను వ్యక్తం చేశారు. యుద్ధం కారణంగా సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోవడం, పౌర ఆస్తులు మరియు మౌలిక సదుపాయాలు ధ్వంసం కావడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సంక్షోభం మరింత ముదిరి విపరీత పరిణామాలకు దారితీసే అవకాశం ఉందన్న ఆందోళనను మోదీ వెలిబుచ్చారు.

➤ మిగతా 2వ పేజీలో..

## ఒమన్‌లోని సోహార్‌లో డ్రోన్ దాడి

**ఇద్దరు భారతీయులు దుర్మరణం**

**న్యూఢిల్లీ జనసంఘర్షణ:** ఒమన్‌లోని సోహార్ నగరంలో జరిగిన భీకర డ్రోన్ దాడిలో ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో 11 మంది గాయపడగా, వారిలో పదిమంది భారతీయులేనని విదేశాంగ శాఖ వెల్లడించింది. గాయపడిన వారిలో

➤ మిగతా 2వ పేజీలో..

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
14 శుక్రవారం, మార్చి 2026

## భవిష్యత్ తరాల కోసమే మూసీ అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి..** తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు ఈ ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని సీఎం మండిపడ్డారు. మూసీని విమర్శించే వారు ఒక్క మూడు నెలలైనా ఆ నది పక్కన నివసించగలరా అని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఈసీ, మూసీ నదుల సంగమ స్థలమైన బాపూఘాట్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, అక్కడ గాంధీ విగ్రహ ఏర్పాటుకు రూ. 75 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. పాతబస్తీలో మెట్రో మరియు రోడ్ల విస్తరణ పనులు వేగంగా సాగుతున్నాయని, తాము చేపడుతున్న పనులు ఏ ఒక్కరికీ వ్యతిరేకం కాదని, కేవలం నగరాభివృద్ధి కోసమేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## దేశంలో గ్యాస్ కొరత లేదు

**మొదటిపేజీ తరువాయి..** బంకుల్లో సరిపడా ఉన్నాయని ఆమె వివరించారు. అనవసరపు వదంతులను నమ్మవద్దని, వాణిజ్య వినియోగదారులు కూడా పీఎన్‌జీ కనెక్షన్ల వైపు మొగ్గు చూపాలని సూచించారు. యుద్ధ భయాల వల్ల బుకింగ్‌ల సంఖ్య అనూహ్యంగా పెరిగిందని, అయితే దేశం పెట్రోల్, డీజిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి కలిగి ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# తప్పుడు ప్రచారాలను నమ్మవొద్దు

**మొదటిపేజీ తరువాయి..** రాష్ట్రంలో కోటి 29 లక్షల ఎల్‌పీజీ కనెక్షన్లు ఉన్నాయని, బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా కొరత లేదని ఆయన భరోసా ఇచ్చారు. గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, విద్యాసంస్థలు మరియు వృద్ధాశ్రమాలకు గ్యాస్ సరఫరాలో తొలి ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. అపోహలను ఆసరాగా చేసుకుని కృత్రిమ కొరత సృష్టించినా లేదా బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఇప్పటికే అక్రమ నిల్వలపై 288 కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పరిస్థితిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక హైలెవల్ కమిటీతో పాటు రాష్ట్రస్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను నమ్మవద్దని, అవసరానికి మించి సిలిండర్లను బుక్ చేసి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ప్రత్యేక కమిటీలు రోజువారీ నిల్వలను సమీక్షిస్తాయని మంత్రి పేర్కొన్నారు.

## నేటి నుంచి తెలంగాణలో పదో తరగతి పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి..** ముఖ్యంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. హాల్ టికెట్ చూపిస్తే విద్యార్థులు తమ గమ్యస్థానాలకు ఉచితంగా చేరుకోవచ్చు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా 144 ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను అధికారులు రంగంలోకి దింపారు. విద్యార్థులు తమ పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే పరీక్షకు హాజరుకావాలని స్పష్టం చేశారు. మార్చి 14న మొదలయ్యే ఈ పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ప్రీ-ఫైనల్ పరీక్షలు నిర్వహించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా ప్రణాళికాబద్ధంగా చదవాలని, సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకుంటూ, వారికి పౌష్టికాహారం మరియు తగినంత నిద్ర ఉండేలా చూడాలని అధికారులు కోరారు.

## యుద్ధ తీవ్రతపై ఆందోళన

**మొదటిపేజీ తరువాయి..** ఈ సందర్భంగా భారతీయ పౌరుల భద్రతతో పాటు, దేశానికి నిరంతర ఇంధన సరఫరా వంటి అంశాలు భారత్‌కు అత్యంత ప్రాధాన్యత కలిగినవని ఆయన స్పష్టం చేశారు. ఏ సమస్యనైనా చర్చలు మరియు దౌత్యపరమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని, ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి భారత్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

## ఒమన్‌లోని సోహార్‌లో డ్రోన్ దాడి

**మొదటిపేజీ తరువాయి..** ఐదుగురు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, అయితే ఎవరికీ ప్రాణాపాయం లేదని అధికారులు స్పష్టం చేశారు. సోహార్‌లోని అల్ అవీ ఇండస్ట్రియల్ జోన్ లక్ష్యంగా రెండు డ్రోన్ దాడులు జరిగినట్లు ఒమన్ వార్తా సంస్థలు తెలిపాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు ఈ ఘర్షణల్లో మరణించిన భారతీయుల సంఖ్య ఐదుకు చేరింది. ఒమన్‌లో ఇలాంటి దాడి జరగడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ ఘటనపై భారత విదేశాంగ శాఖ స్పందిస్తూ.. స్థానిక అధికారులు మరియు బాధిత వ్యక్తులు పనిచేస్తున్న కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపింది. యుద్ధ వాతావరణం నేపథ్యంలో ఇప్పటివరకు గల్ఫ్ దేశాల నుండి సుమారు 1.50 లక్షల మంది భారతీయులు స్వదేశానికి తిరిగి వచ్చినట్లు విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి అసీం మహాజన్ పేర్కొన్నారు.

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

### ఉమ్మడి జిల్లాలో ఏర్పాట్లు పూర్తి

### సకాలంలో కేంద్రానికి చేరుకోవాలన్న అధికారులు

**నిజామాబాద్, మార్చి13 :** ఉమ్మడి జిల్లాలో శనివారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. విద్యార్థి భవిష్యత్తుకు తొలి మెట్టుగా భావించే టెన్త్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమై ఏప్రిల్ 13 వరకు కొనసాగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జరుగనున్న వార్షిక పరీక్షలకు ఉమ్మడి జిల్లాలో 37 వేల మంది హాజరు కానున్నారు. నిజామాబాద్ జిల్లాలో 12,244 మంది బాలురు, 12,155 మంది బాలికలు హాజరు కానున్నారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుతున్న 6,451 మంది బాలురు, 6,703 మంది బాలికలు కలిపి మొత్తం 13,154 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల విధానంలో ఈ సారి మార్పులు చోటు చేసుకున్నాయి. గతేడాది వరకు వార్షిక పరీక్షలు ఆదివారాలు మినహా వరుసగా నిర్వహించేవారు. ఈసారి మాత్రం ఒక్కో పరీక్షకు మధ్య 3 నుంచి 5 రోజుల వరకు గడువు పెంచారు. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న మ్యాథ్స్, ఏప్రిల్ 2న ఫిజిక్స్, 7న బయాలజీ, 13 సోషల్ స్టడీస్ పరీక్షలు జరుగనున్నాయి. 15, 16 తేదీల్లో ఒకేషనల్ కోర్సు పరీక్షలు నిర్వహించనున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్షల నిమిత్తం 24 గంటల పాటు పని చేసేలా కంట్రోల్ నంబర్ (కామారెడ్డి-99596 70118, నిజామాబాద్-90302 82993) ఏర్పాటు చేశారు.పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు డిఇవో తెలిపారు. మాస్ కాపీయింగ్ జరగకుండా చూస్తున్నాం. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేసామని, పరీక్ష సమయానికి గంట ముందే విద్యార్థులు కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

గతంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఉత్తీర్ణతలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలోనే ఉండేది. రెండేండ్లుగా పదో తరగతి ఫలితాల్లో వెనుకబడుతున్నది. గత రెండు సంవత్సరాల నుంచి కామారెడ్డి జిల్లా మరీ దారుణంగా వెనుకబడి పోతున్నది. ఈ నేపథ్యంలో ఉభయ జిల్లాల యంత్రాంగంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి.

## మావోయిస్ట్ అగ్రనేత సంస్మరణ సభ

### హాజరైన 230 మందికి ఎన్ఐఎ నోటీసులు

**కరీంనగర్, మార్చి13 :** ఇటీవల మావోయిస్టు అగ్రనేత రామచంద్రారెడ్డి (వికల్ప్) అంత్యక్రియలు, సంస్మరణ సభకు హాజరైన మాజీ మావోయిస్టులపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ దృష్టి సారించింది. ఈ క్రమంలో సుమారు 230 మందికి నోటీసులు జారీ చేయడం ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో పెద్ద చర్చకు దారితీసింది. గతేడాది అక్టోబరు 18 న హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడలో మావోయిస్టు అగ్రనేతలు రామచంద్రారెడ్డి, కడారి సత్యనారాయణరెడ్డిల జ్ఞాపకార్థం 'నారాయణపూర్ అమరుల సంస్మరణ సభ' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మాజీ మావోయిస్టులు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. సభలో పాల్గొన్న వారిపై ఎన్ఐఎ ఆకస్మికంగా నోటీసులు జారీ చేసింది. ఈ సభలో పాల్గొన్న కొందరు నాయకులు ప్రభుత్వ వ్యతిరేక, వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా గాదె ఇన్నయ్యలాంటి వారిపై ఇప్పటికే దేశద్రోహం కేసులు నమోదయ్యాయి. నిషేధిత సంస్థలతో సంబంధాలు లేదా ఆ సంస్థల భావజాలాన్ని ప్రచారం చేస్తున్నారా అనే కోణంలో లోతైన విచారణ చేపట్టడానికి ఈ నోటీసులు ఇచ్చారు. జస్టిస్ చంద్రకుమార్, సోనీ సోరి, పినాకపాణి వంటి ప్రముఖులు ఈ సభలో పాల్గొనడం కూడా దర్యాప్తు సంస్థల దృష్టిని ఆకర్షించింది. నోటీసులు అందుకున్నవారిలో మెజారిటీ వ్యక్తులు హుజూరాబాద్, సైదాపూర్, భీమదేవరపల్లి, ముల్కనూరు, కమలాపూర్, ధర్మసాగర్, పరకాల, టేకుమట్ల, వేలేరు ప్రాంతాలకు చెందినవారు ఉన్నారు. దశాబ్దాల క్రితమే జనజీవన స్రవంతిలో కలిసిపోయిన తమకు, ఇప్పుడు పాత సంబంధాల పేరుతో నోటీసులు రావడంపై మాజీ మావోయిస్టులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## చందానగర్ ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

### కాలి బూడిదైన ఫర్నీచర్ సామాన్లు

**హైదరాబాద్, మార్చి13 :** నగరంలోని చందానగర్ ప్రాంతంలో ఉన్న ఒక ఫర్నిచర్ దుకాణంలో గురువారం అర్ధరాత్రి తర్వాత భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో దుకాణంలోని ఐదు అంతస్తుల్లో నిల్వ చేసిన ఫర్నిచర్ మొత్తం తగలబడింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంది. 7 ఫైర్ ఇంజన్లు, 11 వాటర్ ట్యాంకర్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. దుకాణం ఐదు అంతస్తుల భవనంలో ఉండటం, లోపల సోఫాలు, బెడ్‌లు, టేబుల్స్ తదితరాలు ఉండడం వల్ల మంటలు వేగంగా వ్యాపించినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి కారణం ఏంటనేది తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజీ లేదా ఇతర కారణాలు ఉండవచ్చని భావిస్తున్నారు. పోలీసులు, అగ్నిమాపక అధికారులు సంయుక్తంగా ఘటన స్థలంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదం కారణంగా చందానగర్ ప్రాంతంలో కొంత వరకూ సేవలకు అంతరాయం కలిగినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అసెంబ్లీ ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయండి

### అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్, మార్చి13 :** ఈనెల 16 వ తేదీ నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్నందున ఇప్పటి వరకు వచ్చిన ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు వెంటనే సమర్పించాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు ఆదేశించారు. సెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో పెండింగులో ఉన్న ప్రశ్నలకు రావాల్సిన సమాధానాలు, సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, శాసన మండలి, శాసనసభ సమావేశాల నేపథ్యంలో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ రేపటిలోగా సమాధానాలు పంపించాలని అన్నారు. ప్రధానంగా, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పరిపాలన, ఇంధనశాఖ, రెవిన్యూ తదితర శాఖలకు సంబంధించి అధికంగా ప్రశ్నలున్నాయని, వీటన్నింటికీ వెంటనే సమాధానాలు పంపాలని అన్నారు. బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం తో ప్రారంభమవుతాయన్నారు. బడ్జెట్ సమావేశాల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి ఆదివారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నార ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటి ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల మార్చి 16న నోటిఫికేషన్

### 18 నుంచి మే 10వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల పక్రియ

**నిర్మల్, మార్చి13 :** తెలంగాణలోని రాజీవ్ గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని బాసర, మహబూబ్‌నగర్ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైంది. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల షెడ్యూల్‌ను ఆర్జీయూకేటీ బాసర వీసీ గోవర్ధన్ శుక్రవారం విడుదల చేశారు. దీని ప్రకారం.. మార్చి 16న నోటిఫికేషన్, మార్చి 18 నుంచి మే 10వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల పక్రియ కొనసాగనుంది. అర్హులైన అభ్యర్థులు టీజీఆన్‌లైన్ సెంటర్లు/మీసేవ/యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రొవిజినల్ జాబితాను మే 30న ప్రకటించి తొలి విడత కౌన్సెలింగ్‌ను జూన్ 5న నిర్వహించనున్నట్లు వీసీ తెలిపారు. ఈ షెడ్యూల్ విడుదల కార్యక్రమంలో ఓఎస్‌డీ ప్రొఫెసర్ ఈ. మురళీ దర్శన్, ప్రవేశాల కన్వీనర్ శీలం శేఖర్, కో-కన్వీనర్ బండి హరికృష్ణ, అసోసియేట్ డీన్‌లు డా.మహేష్, డా. విఠల్, డా.దేవరాజ్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో 33 కిలోల గంజాయి స్వాధీనం

### నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**అల్లూరి, మార్చి13 :** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 33 కేజీల గంజాయిని పోలీసుల స్వాధీనం చేసి, నలుగురిని అరెస్టు చేసినట్లు సీఐ బి.శ్రీనివాసరావు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో కొయ్యూరు మండలం చీడిపాలెం జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించినట్లు సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఆటో, బైక్‌పై అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వారిని పట్టుకుని తనిఖీ చేయగా.. ఆటోలో రెండు గోనె సంచుల్లో ఉన్న 33.245 కేజీల గంజాయిని ఉన్నట్లు గుర్తించామన్నారు. గంజాయి రవాణా చేస్తున్న మసాడ బాబ్జి, పాంగి సింహాచలం, గంగుల సూర్య ప్రతాప్‌రెడ్డి, వంటాకుల రాజుబాబు అనే నలుగురిని అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాసరావు వెల్లడించారు. నిందితులు ఒడిశా నుంచి గంజాయిని కొనుగోలు చేసి సామర్లకోట ప్రాంతానికి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. వారి వద్ద నుంచి ఆటో, బైక్, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

## అమెరికా సుప్రీం లీడర్‌కు గాయాలు

### గుర్తు పట్టలేనంతగా గాయాలయ్యాయయన్న అమెరికా

**వాషింగ్టన్, మార్చి13 :** అమెరికా, ఇజ్రాయెల్‌లపై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ నూతన సుప్రీం లీడర్ ఆయతుల్లా మొజ్తాబా ఖమేనీ ప్రకటించిన నేపథ్యంలో అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కీలక వ్యాఖ్యలు చేశారు. సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తీవ్రంగా గాయపడ్డారని, గుర్తుపట్టలేని విధంగా మారినట్లు భావిస్తున్నామన్నారు. అయితే, వీటికి సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపించలేదు. పెంటగాన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన.. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమాన్ని అంతం చేయడంపైనే అధ్యక్షుడు ట్రంప్ దృష్టి పెట్టారని అన్నారు. ఇరాన్ అణ్వాయుధాల కార్యక్రమం ముగింపే తమ ప్రధాన లక్ష్యమని అమెరికా రక్షణ మంత్రి పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌తో కలిసి ఇప్పటివరకు 15వేల లక్ష్యాలపై దాడులు చేశామన్నారు. మిగతా అన్ని స్థావరాలను ధ్వంసం చేయాలని యోచిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో దాడులు మరింత తీవ్రంగా ఉంటాయన్నారు. ప్రాథమిక పాఠశాలపై ఎలా దాడి జరిగిందని అడిగిన ప్రశ్నకు సమాధానం దాటవేసిన పీట్ హెగ్సెత్.. అమెరికా ఎన్నడూ పౌరులను లక్ష్యంగా చేసుకోదన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు జరిపేందుకు అమెరికా సెంట్రల్ కమాండ్‌తో సంబంధం లేని ఓ అధికారిని నియమించామన్నారు. వాస్తవాలను తెలుసుకున్న తర్వాత.. ఆ వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.

## ఉద్దానం బాధితులకు ఊరట

### అందుబాటులోకి పలాస కిడ్నీ సెంటర్

**శ్రీకాకుళం, మార్చి13 :** శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవెరబోతోంది. కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు అండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలాసలో చారిత్రాత్మక అడుగు వేసింది. పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌లో రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా, తొలి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ ఆపరేషన్‌ని నిర్వహించనున్నారు. దేశంలోని ప్రముఖ కిడ్నీ మార్పిడి నిపుణులు ప్రత్యేకంగా పలాసకు విచ్చేసి స్థానిక వైద్యులతో కలిసి ఈ క్లిష్టమైన పక్రియను విజయవంతంగా పూర్తి చేయనున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తోంది. పలాస సెంటర్ అభివృద్ధికి రూ.12 కోట్ల నిధులు మంజూరు చేసి, ఆపరేషన్ థియేటర్ల ఆధునికీకరణ, డయాలసిస్ యూనిట్లు, పోస్ట్ - ఆపరేటివ్ కేర్ సెంటర్లను బలోపేతం చేసింది. పేద రోగులకు ఎక్కువ ఖర్చుతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో పొందే కిడ్నీ మార్పిడి చికిత్సను పలాస కేంద్రంలోనే ప్రభుత్వం బాధ్యతగా నిర్వహిస్తోంది. గతంలో కిడ్నీ సమస్యల చికిత్స కోసం ఉద్దానం వాసులు విశాఖపట్నం, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లేవారు. ఇప్పుడు పలాసలోనే ఈ సదుపాయం రావడం వల్ల ప్రయాణ భారం తగ్గుతోండటంతో పాటు అత్యవసర సందర్భాల్లో ప్రాణాలు కాపాడే అవకాశాలు మెరుగుపడతాయి. కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ద్వారా నిరంతరం స్క్రీనింగ్ పరీక్షలు, మందుల పంపిణీ జరుగుతుంది. పేద రోగులకు ప్రైవేట్ ఆస్పత్రులలో లక్షల రూపాయలు ఖర్చయ్యే చికిత్స ఇక్కడ ఉచితంగా లేదా రాయితీపై అందుబాటులో ప్రభుత్వం తీసుకువచ్చింది.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక



# చెస్ ఆట విద్యార్థుల మేధస్సు వికాసానికి బాటలు



**కోటగిరి : మార్చి 13 జన సంఘర్షణ**

చెస్ నెట్ వర్క్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోటగిరి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ కాంప్లెక్స్ లో మండల పరిధిలోని ప్రతి పాఠశాలకు, కేజీబీవీలకు ,రెసిడెన్షియల్ స్కూల్ లకు టీచర్ల ద్వారా ప్రధానోపాధ్యాయుల ద్వారా చెస్ బోర్డులను పంపిణీ చేయడం జరిగినది. ప్రతి 20 మంది విద్యార్థులకి ఒక బోర్డు చొప్పున మండలంలో 120 బోర్డులను అందించడం జరిగినది. చెస్ నెట్ వర్క్ సంస్థ ప్రతినిధి మద్రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా హాజరై వారి ప్రసంగిస్తూ సుధీర్ కొరాటీ (కెనడా) స్థాపించిన చెస్ నెట్ వర్క్ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు చెస్ ఆట ఆడేందుకు ప్రోత్సహించాలని ముఖ్యంగా పేద విద్యార్థులకు చెస్ ఆట అలవర్చితే వారి మేధస్సు వికాసానికి బాటలు వేసినట్లేనని భావించి, ప్రతి ప్రభుత్వ పాఠశాలకు చెస్ బోర్డులను అందిస్తున్నామని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే చెస్ ఆటను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని వారు కోరారు. చెస్ ఆట వలన విద్యార్థులకు ఏకాగ్రత, సృజనాత్మకత పెంపొందడం జరుగుతుందని చెస్ ఆట అలవర్చుకున్న విద్యార్థి జీవితాల్లో వెలుగులు నిండుతాయని అందరూ మేధో క్రీడా అయినా చెస్ ఆటను ఆడుదాం -ఆడిద్దామని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమం ముఖ్య వక్త గా హాజరైన విద్యార్థి సంఘ నాయకులు ఆర్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ వ్యసనానికి దూరం చేయడానికి చెస్ ఆట ప్రత్యామ్నాయమని, విద్యార్థులకు నిర్ణయాత్మక శక్తిని అందిస్తుందని, విద్యార్థుల మెదడుకి ఒక వ్యాయామం లాంటిది చెస్ఆట అని వారు తెలిపారు. విద్యార్థులందరూ చెస్ ఆటను అలవర్చుకొని చెస్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బి సాయిలు, గంగరాజు, ఉదయ్ చందర్ ,కృష్ణమోహన్, పాషా, సంతోష్, బస్వంత్, అతిక్, శరత్ కుమార్, రూప, సుమలత, భూలక్ష్మి, విజిల ఎమ్మార్సీ సిబ్బంది రాజేష్ మోహన్, సుధాకర్, కే .జైవీర్, కే హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేటలో దొంతుకుంట చెరువు కబ్జా అయిపోతున్నవైనం

- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలోని దుంతుకుంట చెరువు భూకబ్జా మాయం అయిపోతున్న పట్టించుకోని అధికారులు**







**మార్చి 13, జన సంఘర్షణ :**


అశ్వరావుపేటలోని అసలు దంతికుంట చెరువు ఎంత అన్నది .29. 14 కుంట్లు.. ఉండాల్సిన చెరువు ఇప్పుడు కనీసం రెండు మూడు ఎకరాలు కూడా లేకపోవడం చర్చ్ నీయంగా మారుతుంది. ఇప్పుడు ఎక్కడ చూసినా దంతుకుంట చెరువు గురించే మాట్లాడుతున్నారు. ప్రజలు అసలు చెరువు గురించి అది ఉన్నతి అధికారులు రాజకీయ నాయకులు ఎందుకు ప్రస్తావని తేవట్లేదు దాని గురించి ఎందుకు మాట్లాడట్లేదు అన్న కోణంలో కూడా ప్రజలు ఆలోచనలో ఇస్తూ తీస్తున్నారు. అయితే ఈ చదువులో రాజకీయ నాయకులు ఎంత బడా నాయకులకు ఎంత అన్నకు అన్నంలో కూడా ప్రజలు ఆలోచిస్తున్నారు.. హైడ్రాక్ పేరుతో పేద ప్రజలు నిర్మించుకున్న ఇళ్లను కూల్చిపడేసిన అధికారులు దొంతికుంట చర్య విషయంలో ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు అన్న కోణంలో కూడా ఆలోచిస్తున్నారూ. పేద ప్రజలు పేర్కొని నిర్మించుకున్న ఇల్లను నిర్ధాష్టంగా కూల్ చేసి వాళ్ళని నడిరోడ్డు మీద పెట్టినా నాయకులు చెరువు విషయంలో ఎందుకు జోక్యం చేసుకోవట్లేదు అన్న కోణంలో ఆలోచిస్తూ దీని గురించి ఇది ఇటు పక్కన పెడితే ఇల్లు విషయం వస్తే పేద ప్రజలు నిర్ణయించుకున్న ఎల్ల విషయాల్లో ఎమ్మార్వో కలెక్టర్ హామీ ఇచ్చి ఎంత కాలం అయితుంది. అయినా ఇంతవరకు ఆ ఇళ్ల విషయంలో ఎటువంటి సమాధానం లేకపోగా వాళ్ళని నడిరోడ్డు మీద పెట్టిన అధికారులు దంతుకుంట చెరువు విషయం ఎందుకు మౌనంగా ఉంటున్నారు. అన్నదానిమీద ప్రజలు ఆలోచించాల్సిన విషయంలో ఎంతో ఉంది అధికారంలో ఉన్నాం కదా అని అడ్డమైన పనులు మొత్తం చేస్తున్న రాజకీయ నాయకులకి అధికారులకి ఏదో ఒక రోజున దీనికి సమాధానం చెప్పే తీరాలి. ఇలాగా దొంతుకుంట చేరువ విషయంలో 29 ఎకరాల 14 కుంటలు చెరువును చూపించలేని యెడల దానికి అధికారులు సమాధానం చెప్పి తీరాలి అంటూ ప్రజలు మీడియా మిత్రులకు విన్నవి ఉంచటం జరిగింది. ఆక్రమంలో ఉన్న దంతుకుంట చెరువు భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న దుంతుగుంట చెరువు 29 ఎకరాల 14 గుంటలు మూడు ఎకరాలకి పరిమితమైంది. మరి 26 ఎకరాల భూమి ఎక్కడుంది పేద ప్రజలు గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే అర్ధరాత్రి జెసిపిలతో వచ్చి కూల్ చేశారు. మరి ఈ దొంతుకుంట చెరువు 26 ఎకరాలు ఎక్కడ ఉందో మీరు ఎందుకు లాగట్లేదు అంటే పత్రికలు పదేపదే న్యూస్లు వేస్తుంటే నిమ్మకు నీరెక్కినట్టు చూస్తుంటే కబ్జాదారులు వెనక బడాబావులు ఉన్నట్టు తెలుస్తుంది. ఇప్పుడుకైనా అధికారులు స్పందించి దంతుకుంట చెరువును రైతులకు సాగునీరు అందించేలా చూడాలని రైతులు ఆవేదన చెందుతున్నారు.

# కామేపల్లి మండలంలో మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే కనకయ్య విస్తృత పర్యటన

- **రూ.12.48 కోట్లతో బీటి రోడ్లకు శంకుస్థాపన**

**భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు ప్రతినిధి:( జన సంఘర్షణ )**

కామేపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జాస్తిపల్లి, లాల్య తండా, ఊట్కూరు, తాళ్లగూడెం, పింజరమడుగు గ్రామాలలో సుమారు రూ. 12 కోట్ల 48 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు బీటి రోడ్లకు మంత్రి, ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేశారు. అలాగే ముచ్చర్ల, పింజరమడుగు గ్రామాల్లో గత ప్రభుత్వం నిర్మించి అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పనులను ప్రజా ప్రభుత్వం పూర్తి చేసి లబ్ధిదారులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య సామూహిక గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేసి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మంత్రి, ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు కూడా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత పాలకుల చేతకాని తనం వల్ల పేదలకు నిర్మించిన ఇళ్లు అసంపూర్తిగా మిగిలిపోయాయని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేదల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి వారికి అందజేస్తున్నామని తెలిపారు. ఇంకా అర్హులైన పేదలందరికీ మూడు విడతల్లో ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే శంకుస్థాపన చేసిన రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతాంగ కార్పొరేషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కామేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, నాయకులు మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు, పుచ్చకాయల వీరభద్రం, తోటకూరి శివయ్య, పత్తె మహ్మద్, గుజ్జర్లపుడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య, పండితాపురం సర్పంచ్ ధారవత్ అనురాధ, తాళ్లగూడెం సర్పంచ్ లాకావత్ సునిత, ముచ్చర్ల సర్పంచ్ జానులూసీ, లాల్యతండా సర్పంచ్ రాంచందర్, పింజరమడుగు సర్పంచ్ గుగులోత్ భాషా, అలాగే ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.





# హోటల్లో డొమెస్టిక్ సిలిండర్లను సీజ్ చేసిన అధికారులు

- **డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తున్న హోటళ్లపై సివిల్ సప్లయ్ అధికారులు దాడులు చేస్తున్నారు.**

**బోధన్, మార్చి: 13 జన సంఘర్షణ**



బోధన్ గృహావసరాల సిలిండర్లను వినియోగిస్తున్న హోటళ్లపై సివిల్ సప్లయ్ అధికారులు నిత్యం దాడులు చేస్తున్నారు. గ్యాస్ కొరత నేపథ్యంలో డొమెస్టిక్ సిలిండర్లు కేవలం గృహాల్లోనే వినియోగించాలని వారు పేర్కొంటున్నారు. ఈ మేరకు బోధన్లో అధికారులు పలు సిలిండర్లను సీజ్ చేశారు. బోధన్ పట్టణంలోని దీపక్ స్వీట్ హోంపై శుక్రవారం ఉదయం సివిల్ సప్లయ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ మేరకు 15 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకొని వాటిని సీజ్ చేశారు. గృహావసరాలకు వినియోగించాల్సిన సిలిండర్లను వ్యాపారం నిమిత్తం హోటల్లో వాడుతుండడంతో దాడులు నిర్వహించినట్లు సివిల్ సప్లయ్ డీటీ పవన్ తెలిపారు. స్వీట్ హోమ్ యజమాని మహావీర్పై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా డీటీ మాట్లాడుతూ గ్యాస్ కొరత ప్రస్తుతం లేదని కాని డొమెస్టిక్ సిలిండర్లను కేవలం గృహ అవసరాలకు మాత్రమే వినియోగించాల్సి ఉంటుందని తెలిపారు. ఎవరైనా వ్యాపారం నిమిత్తం డొమెస్టిక్ సిలిండర్లను వాడితే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. దాడుల్లో అధికారులు మహేష్, రాజు పాల్గొన్నారు.

# గెలిచిన కౌన్సిలర్స్ సన్మానించిన బిఆర్ఎస్ పట్టణ కమిటీ

**బోధన్ : మార్చి 13 జన సంఘర్షణ**



మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ స్వగృహంలో భారత రాష్ట్ర సమితి తరఫున గెలిసిన కౌన్సిలర్స్ ముషీర్ బాబా, అశోక్ రెడ్డి, ముబిన్, లక్మి, అజార్ లను ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ పట్టణ కమిటీ. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ...బోధన్ పట్టణ 38 వార్డుల సమస్యల పైన అందరూ కౌన్సిలర్స్ కలసికట్టుగా పోరాడాలని దానికి బిఆర్ఎస్ పట్టణ కమిటి మీతో కలసి ఉంటామని అదేవిధంగా మరొక్కసారి గెలిసిన కౌన్సిలర్స్ అందరికి పట్టణ కమిటీ తరుపున శుభాకాంక్షలు తెలియచేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బెంజర్ గంగారాం, బీర్కూర్ బుజ్జి, జె.శంకర్ గౌడ్, నాగుల రవిశంకర్ గౌడ్, మసుల శ్రీనివాస్, అడ్లూరి నరేష్, శివ, కన్ను గౌడ్, సాగర్, షేర్ఫ్, రవి, జకీర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోధన్ డివిజన్ లో ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

**బోధన్, మార్చి:13 జన సంఘర్షణ**

బోధన్ డివిజన్లొ 12వ రోజు జరుగుతున్న వ్యాపార వాణిజ్య శాస్త్రం పేపర్ -2, రసాయన శాస్త్రం పేపర్-2 ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి టి. రవికుమార్ తెలిపారు. ఈరోజు బోధన్ డివిజన్లోని అన్ని పరీక్ష కేంద్రాలను జిల్లా స్పెషల్ ఫ్లైయింగ్ స్క్వాడ్ టీ. పద్మ బృందం పరీక్షలు జరిగిన తీరును క్షుణ్ణంగా తనిఖీ చేశారు.. శుక్ర వారం బోధన్ డివిజన్లోని 12 పరీక్ష కేంద్రాలలో 3431 విద్యార్థులకు గాను 3330 విద్యార్థులు హాజరయ్యారు. 101 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారు.

# హమాలీ మేస్త్రి ఉప్పరి సమ్మయ్య ఆత్మహత్యాయత్నం

- **కక్ష సాధింపు ధోరణే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ**
- **మడుగు సాంబమూర్తిపై చర్యలు తీసుకోవాలని భార్య విజ్ఞప్తి**

**భద్రాద్రి కొత్తగూడెం. ఇల్లెందు ప్రతినిధి :(జన సంఘర్షణ )**



ఇల్లందు పట్టణంలోని 13వ వార్డులో హమాలీ మేస్త్రిగా పనిచేస్తున్న ఉప్పరి సమ్మయ్య ఆత్మహత్యాయత్నం చేయడం కలకలం రేపింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, కక్ష సాధింపు ధోరణితో అతనిని ఇబ్బందులకు గురి చేయడంతోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే... గతంలో జరిగిన ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మడుగు సాంబమూర్తి కుమార్తె పోటీ చేయగా, బీఆర్ఎస్ పార్టీ నుంచి దండు సారయ్య పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో దండు సారయ్యకు ఉప్పరి సమ్మయ్య మద్దతు తెలిపి గెలుపులో కీలక పాత్ర పోషించాడని భావించి, కక్ష సాధింపు ధోరణిలో భాగంగా సమ్మయ్యపై చర్యలు తీసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హమాలీ ముఠాలో సుమారు 72 మంది కార్మికులకు మేస్త్రిగా ఉన్న సమ్మయ్యను ముఠా నుంచి తొలగిస్తూ ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిపారు. ఈ పరిస్థితులను తట్టుకోలేక సమ్మయ్య తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలిసింది. సమయంలో గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించగా ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. ఈ ఘటనకు కారణమైన మడుగు సాంబమూర్తిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బాధితుడి భార్య, కుటుంబ సభ్యులు అధికారులను కోరారు.

# విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహణ

**భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి:( జన సంఘర్షణ)**



విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ చాంధావత్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో దోమల వ్యాప్తిని నివారించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా నిల్వ ఉన్న నీటిని తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించాలంటే గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా శుభ్రత పాటించాలని గ్రామ ప్రజలకు సూచించారు. ప్రతి ఇంటి వద్ద నిల్వ నీటిని తొలగించడం ద్వారా దోమల పెరుగుదలను పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రజనీకాంత్, వార్డు సభ్యులు రెంటల సదా, నీమీల అజయ్, ఉపేందర్, అంగన్వాడి టీచర్ శ్రీలత, ఆశ కార్యకర్త కుమారి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ విద్యార్థులు పరామర్శించిన మెచ్చ

- వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సొంత గ్రామంలో కుతవేటు ఉన్నా ఏకలవ్య మోడల్ స్కూల్ ఫుడ్ పాయిజన్ జరగటం దురదృష్టకరం.
- భా.ర.స జిల్లా నాయకులు సోయం వీరభద్రం
- కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో విద్యార్థుల సంక్షేమం, పోషకాహారం అంధించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం
- అస్వస్థతకు గురైన విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి పరామర్శించిన జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం

13-3-2026 జన సంఘర్షణ

శుక్రవారం అశ్వారావుపేట (నియోజకవర్గం), దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైన విదార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకొని అక్కడ ఉన్న విద్యార్థులను స్థానిక బిఆర్ఎస్ నాయకులతో విద్యార్థులను కలిసి పరామర్శించిన అనంతరం మీడియాతో జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏకలవ్య మోడల్ స్కూల్లో అనేక సంఘటలకు కేంద్రం భింధువుగా ఏకలవ్య మోడల్ స్కూల్ మారుతుంధి అని కొత్తగా వచ్చిన ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది ఆ సమస్యలు పట్ల ద్రుష్టి సారించలేకపోయారు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో నడిచే ఏకలవ్య మోడల్ స్కూల్‌కి కూరగాయలు సరఫరా చేయు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ,విద్యార్థులు అందించే మెనూ ప్రాకరం భోజనం నాణ్యత లేకుండా, కుళ్ళిన కూరగాయలతో నాణ్యత లేని భోజనం పెట్టడం ములాంగ ఆహారం కలుషితం అయ్యి సుమారు 28 మంది ఆదివాసీ, గిరిజన విద్యార్థులు వాంతులు, వీరేచనలు అయ్యి అస్వస్థతకు గురయ్యారంటే అది సిబ్బంది నిర్లక్ష్యమే కాదని ప్రభుత్వాల అసమర్థత కూడా అని.విద్యార్థులు ఆసుపత్రి పాలవుతుంటే సిబ్బంది .తల్లిదండ్రులు సైతం పిల్లలు ఆరోగ్యశీ,భద్రత పైనా భయపడే పరిస్థితి నెలకొందని...తక్షణమే బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని. ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి, భవిష్యత్‌లో సంఘటనలు పునరావృతం కాకుండ చుడల్సిన బాధ్యత ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంధి పైనా ఉంది. జిల్లా పార్టీ నాయకులు సోయం వీరభద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్, ములకలపల్లి మాజీ జెడ్.పి.టి.సి సున్నం నాగమణి, పార్టీ సర్పంచ్‌లు కొమరం సుశీల,మిడియంశీ వెంకటేశ్వరరావు,తొగర్త వనిత, పట్వారిగూడెం మాజీ వైస్ సర్పంచ్ రెడ్డిమల్ల నాగయ్య, తుమ్మల లక్ష్మణ్ రావు, దారా యుగేంధర్, తోలెం మల్లేష్, మాండవ సత్యనారాయణ, పద్దం అశోక్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# ప్రపంచ వినియోగదారుల దినోత్సవం

మార్చ్ 13 (జన సంఘర్షణ)

ప్రపంచ వినియోగదారుల దినోత్సవం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వినియోగదారుల స్వచ్ఛంద సంస్థలు, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి, లీగల్ మెట్రాలజీ అధికారులు, ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్లు ,ఎల్‌పీజీ డీలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణకు అవగాహన అత్యంత ముఖ్యమని తెలిపారు. వినియోగదారులు వస్తువులు లేదా సేవలు కొనుగోలు చేసే సమయంలో బిల్లు తీసుకోవడం, నాణ్యత ప్రమాణాలు పరిశీలించడం, సరైన తూకాలు–కొలతలు ఉన్నాయా అనే విషయాలను నిర్ధారించుకోవాలని సూచించారు. లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు సరైన తూకాలు, కొలతల వినియోగం, ధృవీకరించిన కొలత పరికరాల ప్రాముఖ్యతపై వివరించారు. జిల్లా సివిల్ సప్లైస్ అధికారి ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్) ద్వారా నిత్యావసర సరుకులు పారదర్శకంగా అందించేందుకు శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఎఫ్‌పీఎస్ డీలర్లు, ఎల్‌పీజీ డీలర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ వినియోగదారులకు సమయానికి సేవలు అందించాలని సూచించారు. వినియోగదారుల సంఘాలు ప్రజల్లో అవగాహన కల్పించడంలో చురుకుగా పాల్గొనాలని కూడా కోరారు. ఈ సంవత్సరపు ప్రపంచ వినియోగదారుల దినోత్సవ థీమ్ “సురక్షిత ఉత్పత్తులు–నమ్మకమైన వినియోగదారులు” అని పేర్కొంటూ, వినియోగదారులకు సురక్షితమైన ఉత్పత్తులు అందేలా న్యాయమైన వాణిజ్య పద్ధతులు అమలు అయ్యేలా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.




# కిచెన్ షెడ్‌కు 4లక్షల నిధులు విడుదల

- ఎమ్మెల్యేకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన పాలకవర్గం

రాజంపేట :మార్చి 13 (జనసంఘర్షణ)


రాజంపేట మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాలకు కిచెన్ షెడ్డు నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు నిధులు మంజూరు అయినట్లు కొండాపూర్ గ్రామ పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఇటీవల జిల్లా కలెక్టర్ కొండాపూర్ గ్రామాన్ని సందర్శించిన సమయంలో పాఠశాలలో కిచెన్ షెడ్డు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని పాలకవర్గ సభ్యులు కలెక్టర్ కు తెలపడంతో స్థానిక ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ప్రత్యేక చొరవ తీసుకొని 2021- 2022 సంవత్సరం కి జిల్లా పరిషత్ ద్వారా మంజూరు అయిన పనులు రద్దు కావడంతో అట్టి నిధులు రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి కిచెన్ షెడ్ కొరకు నాలుగు లక్షల రూపాయలు కేటాయించారు. దీంతో అడిగిన వెంటనే కాదనకుండా నిధులు మంజూరు చేసినందుకు గాను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌కు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు పాలకవర్గ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# భిర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

మార్చ్ 13 కామారెడ్డి (జనసంఘర్షణ)

జెడ్పీహెచ్ఎప్ స్కూల్‌లో విద్యార్థినీ విద్యార్థులకు గోమాత విశిష్టత, ప్రత్యేకత గురించి



వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. గోమాత గురించి మంచిగా రాసి మొదటి స్థానంలో డి.ఇందు (8వ తరగతి ) రెండవ స్థానంలో కె.ప్రేమ్ సాయి (9వ తరగతి) వీరికి మా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలను, గోమాత విగ్రహాలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ కె. మోహన్, ఉపాధ్యాయులు మేకల గంగాధర్, లయన్స్ అధ్యక్షులు సితలే రమేష్, సీనియర్ లయన్స్ కిషోర్ ప్రభు దాస్, మురళీ సెట్, సాయి కృష్ణా, భరత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ బోనాల పండుగలో భక్తులతో కలిసి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు ప్రతినిధి :(జన సంఘర్షణ )





కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమం, ముత్యాలమ్మ అమ్మవారి బోనాల వేడుకల్లో ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బానోతు హరిప్రియ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ కమిటీ, గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ముందుగా గ్రామస్తులకు బొడ్రాయి ప్రతిష్ఠ, ముత్యాలమ్మ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఐక్యతతో కలిసి తమ గ్రామానికి శుభం కలగాలని ఆకాంక్షతో ఈ వేడుకలను నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మన పూర్వీకులు అందించిన గ్రామ సంప్రదాయాలు, ఊరి కట్టుబాట్లను కులాలకతీతంగా గౌరవిస్తూ బొడ్రాయి ప్రతిష్ఠ, ముత్యాలమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్న గ్రామ ప్రజలను హరిప్రియ నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కామేపల్లి మాజీ మండల అధ్యక్షుడు, స్థానిక సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీర్కూరు: కవయాత్రి కుమ్మరి మొల్ల మాంబ జయంతి ఉత్సవాలు

మార్చ్ 13( జన సంఘర్షణ)




కుమ్మరి కవయాత్రి మొల్ల మాంబ ఉత్సవాలు బీర్కూర్లో ఘనంగా జరుపుకున్నారు.

# భిర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

- కిష్టాపూర్ గ్రామంలో నిత్యావసర వస్తువులు పంపిణీ కార్యక్రమం...

మార్చ్ 13 జిల్లా ప్రతినిధి (జనసంఘర్షణ)




భిర్కూర్ మండలం కిష్టపూర్ గ్రామంలో వారం రోజుల క్రితం కుమ్మరి తుక్కవ్వ వారి ఇల్లు, బీరువా, బట్టలు, వివిధ వస్తువులు కాలిపోయాయి. వారికి ఇంటి సామగ్రి అందివ్వాలని కిష్టపూర్ గ్రామ యువకులు పర్సా రవి లయన్స్ సభ్యులకి చెప్పడం జరిగింది. వెంటనే స్పందించి 5000 రూపాయల నిత్యావసర వస్తువులు, బట్టలు వారి ఇంటికి వెళ్లి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు సితలే రమేష్, సీనియర్ లయన్స్ కిషోర్ ప్రభు దాస్, మురళీ సెట్, సాయి కృష్ణా, భరత్, గ్రామ యువకులు పర్స రవి, కృష్ణ, బుమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా ట్రస్ట్ చైర్మన్

బాసర, మార్చ్13 (జన సంఘర్షణ)



బాసర మండలం కౌటా గ్రామానికి చేందిన లక్ష్మణ్ పటిల్ మాతృ మూర్తి ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చేందడం జరిగింది. విషయం తెలుసున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లె మోహన్ రావు పటిల్ బాధిత కుటుంభ సభ్యులకు పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని బాధిత కుటుంభ సభ్యులకు ధైర్యంగా చెప్పారు.ఆయన వెంట నాయకులు పాల్గొన్నారు.

## చిక్కడపల్లి జెపిసి నాయకులు ముందస్తుగా అరెస్ట్..

హైదరాబాద్ సిటిబ్యూరో /మార్చ్ 13 ( జనసంఘర్షణ )




ఉద్యోగ నోటిఫికేషన్ల బర్తికై నిరుద్యోగ జేఏసీ నాయకులు మిలియన్ మార్చికి పిలుపునిచ్చిన నేపథ్యంలో చిక్కడపల్లి నిరుద్యోగ విద్యార్థులు సంపత్ కుమార్.లక్ష్మీకాంత్ లను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు..మార్చి 16నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగుల అంశాలను మాత్రమే చర్చించి నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్న జీవో 04.46.29.108లను తొలగించి తక్షణమే ఖాళీగా ఉన్న ఉద్యోగ నోటిఫికేషన్లని విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలియజేస్తూ. ఎన్ని అరెస్టులు చేసిన ఎన్ని నిర్బంధాలు పెట్టిన నోటిఫికేషన్లు వచ్చే వరకు పోరాడుతూనే ఉంటామని తెలిపారు...మరో నిరుద్యోగ జీూజ నేత కయ్య వెంకటేష్ మిలియన్ మార్చ్ సందర్భంగా హైద్రాబాద్ వస్తున్న క్రమంలో ప్రివెంటివ్ కస్టడీలోకి తీసుకొని ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు.

## ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్‌లో నాగభూషణ విద్యార్థుల ప్రతిభ

◆ స్టేట్ టాపర్‌గా కె. సంకీర్త్
◆ డిస్ట్రిక్ట్ టాపర్‌గా సూర్యతేజ



బాసర, మార్చ్13 (జన సంఘర్షణ)

ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ టాలెంట్ పరీక్షలో బాసరలోని నాగభూషణ విద్యాలయానికి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఇందులో కె.సంకీర్త్ 8వ తరగతి విద్యార్థి ఇండియన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్షలో 50 మార్కులకు 44 మార్కులు సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచాడు. అదేవిధంగా ఎం.సూర్యతేజ 8వ తరగతి విద్యార్థి ఇండియన్ సైన్స్ ఒలంపియాడ్ టాలెంట్ పరీక్షలో 50 మార్కులకు 40 మార్కులు సాధించి డిస్ట్రిక్ట్ టాపర్ గా నిలవడం జరిగింది. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ బాబూరావు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సులోచన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే వీరు తమ జీవితంలో మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

## ఇల్లందు సింగరేణి గ్రౌండ్‌లో మైనార్టీ సోదరుల ఇఫ్తార్ విందు

◆ ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొనడం

భద్రాద్రి కొత్తగూడెం.ఇల్లెందు ప్రతినిధి :(జన సంఘర్షణ )



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇల్లందు సింగరేణి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన మైనార్టీ సోదరుల ఇఫ్తార్ విందులో శాసన సభ్యులు కోరం కనకయ్య పాల్గొన్నారు. ఉపవాస దీక్షలు పాటిస్తున్న మైనార్టీ సోదరులతో కలిసి ఆయన ఇఫ్తార్ ఆరగించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సౌహార్దం, సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో పరస్పర ప్రేమాభిమానాలు పెంపొందించే ఈ పవిత్ర మాసం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. మైనార్టీ సోదరులు శాంతి, సామరస్యంతో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు పాల్గొన్నారు.అలాగే మాజీ మున్సిపల్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మండలం మాజీ వైస్ ఎంపీపీ మండల రాం మహేష్, కౌన్సిలర్లు సైదిమియా, ఎం.డి జాఫర్, గొపగాని రాజు, స్వరూప రవి శంకర్, అజ్మీర వంశీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జానిపాషా, నాయకులు జానిపాషా, అజాం, అక్తర్, సర్పంచులు, మైనార్టీ సోదరులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు చీర, రూ.2016 నగదు కానుక అందజేత

◆ అందజేస్తున్న సర్పంచ్ మాలోత్ విజయకుమారి లాలు నాయక్

ఖమ్మం సింగరేణి ప్రతినిధి:( జన సంఘర్షణ)




పంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టు కుంటూ సర్పంచ్ మాలోత్ విజయ కుమారి లాలు నాయక్ నూత న వధూవరులను సత్కరిం చారు. గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న ఆమె, నూతన దంపతులకు ఆశీస్సులు అందజేస్తూ ఒక చీరతో పాటు రూ.2016 నగదు కానుకను అందించారు. గ్రామంలో జరిగే శుభకార్యాలలో పాల్గొని ప్రజల ఆనందంలో భాగస్వామ్యం కావడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ద్వారా గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని

## ఆ రెవెన్యూ కార్యాలయంలో ఆ ఔట్సోర్సింగ్ ఉద్యోగి కలిస్తే పనులు అయిపోయినట్లే...


◆ ఓ రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఔట్సోర్సింగ్ ఉద్యోగి ద్వారా భారీగా ముడుపులు

జన సంఘర్షణ డెస్క్, మార్చ్ 13 ( జనసంఘర్షణ )



అవినీతికి నిలయాలు అంటేనే రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, విద్యుత్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, రిజిస్టర్, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, ఆర్టీవో మారిపోయాయి. ఇటీవల ప్రభుత్వ కార్యాలయంలో కొనసాగుతున్న అవినీతిని అడ్డుకట్ట వేయడానికి ఏసిబి అధికారులు సోదాలు చేస్తూ అవినీతి పాల్పడ్డ అధికారులు జైలుకు పంపిస్తున్నారు. ఈ ఏసీబీ నుంచి బయటపడడానికి కొంతమంది అధికారులు ఆ కార్యాలయంలో పనిచేసే ఔట్సోర్సింగ్ సిబ్బందిని లంచాల కోసం వాడుకుంటున్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగి శాశ్వత ఉద్యోగి కాకపోవడంతో, ఉన్నత అధికారులు చెప్పిన దానికి తల ఊపుతూ, కార్యాలయాలకు వచ్చే ప్రజల నుంచి పెద్ద ఎత్తున లంచాలు దండుకుంటూ ఉన్నత అధికారులకు చెప్పిన చోటకు తీసుకువెళ్లి ఈ లంచాల డబ్బులు అప్పగిస్తున్నారు. దీనివల్ల అవినీతి అధికారులు ఏసీబీ కి చిక్కకుండా ఈ కొత్త పంత ఎంచుకున్నారు. బాన్సువాడ నియోజకవర్గం నిజామాబాద్ జిల్లా లోని ఓ తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగికి ఏ పని కావాల్సిన అతని కలుస్తే పనులు అయిపోయినట్లే. ఇదేంటండి మీరు చెప్తున్నది ఔట్సోర్సింగ్ ఉద్యోగిని కలిస్తే, ఆ రెవెన్యూ కార్యాలయంలో పనులు ఏ విధంగా జరుగుతాయని అని మీకు అనుమానం వచ్చింది కదా? మీరు అనుమానం పడుతున్నది వాస్తవమే. కానీ ఆ రెవెన్యూ కార్యాలయంలో, మాత్రం ఔట్సోర్సింగ్ ఉద్యోగి చెప్పిందే వేదం. ఏ పని కావాల్సిన ఆ ఔట్సోర్సింగ్ ఉద్యోగిని కలిస్తే, తాసిల్దార్ కు ఎన్ని ముడుపులు ముట్ట చెప్పాలి, ఎక్కడికి డబ్బులు తీసుకురావాలి? అన్ని వివరాలన్నీ ఆ ఉద్యోగి వచ్చే జనానికి వెల్లడిస్తారు. తహసిల్దార్ ఇవ్వవలసిన డబ్బులను ఆ ఉద్యోగి ప్రజల వద్ద నుంచి వసూలు చేసిన డబ్బులను తీసుకొని రహస్య ప్రాంతాల్లో ,ఎవరికి తెలియకుండా ఆ తహసిల్దార్ కు బుట్ట చెబుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తహసిల్దార్ కార్యాలయంలో ఏ పని కావాల్సిన ఔట్సోర్సింగ్ ఉద్యోగిని కలిస్తే ఇట్టే అయిపోతుంది. తాసిల్దార్ ఆ అవుట్సోర్సింగ్ ఉద్యోగిని కావాలని తన వద్ద పెట్టుకొని పనులు చేసుకుంటున్నారు. ఈ ఔట్సోర్సింగ్ ఉద్యోగి ద్వారా పెద్ద ఎత్తున ఆ రెవెన్యూ కార్యాలయంలో పని చేసే తాసిల్దార్ కు పెద్ద ఎత్తున లంచాలు దండుకుంటున్నారు. కార్యాలయంలో తీసుకుంటే ఏసీబీ వాళ్లకు చిక్కుతామని భయపడి ,ఔట్సోర్సింగ్ ఉద్యోగి ద్వారా ప్రజల వద్ద నుంచి వసూళ్లు చేసిన లంచాలను తన ఇంట్లో పెట్టుకుని, అధికారి వెళ్లేటప్పుడు ఏదో ఒకచోట ఎవరు లేని సమయంలో అధికారికి అప్పగిస్తున్నారు. ఇదండీ ప్రభుత్వ కార్యాలయంలో కొనసాగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేయడానికి ఒకవైపు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తుంటే, మరొక పక్క ఏసీబీకి చిక్కకుండా కొంతమంది ప్రభుత్వ ఉన్నత అధికారులు తమ చేతి కింద పనిచేసే కిందిస్థాయి సిబ్బంది చేతలంచాలు తీసుకోవడానికి వాడుకుంటున్నారు.

## అష్ట గ్రామ పాఠశాలను సందర్శించిన గ్రామ సర్పంచ్



ముధోల్, మార్చ్13 (జన సంఘర్షణ)

ముధోల్ మండలం అష్ట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను గ్రామ సర్పంచ్ సందర్శించారు. త్వరలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి ప్రోత్సాహం అందించారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న టాయిలెట్ పనులను పరిశీలించారు. పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సంబంధిత వారికి సూచించారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమం గురించి కూడా వివరాలు తెలుసుకుని పిల్లలకు పోషకాహారం అందించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎగ్జామ్ సెంటర్ ఆఫీసర్ దివ్య మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సురుగుల సావిత్ర కోటయ్య, ఎంఈఓ రమణ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగాధర్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాలూరా ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఐటి ఇండస్ట్రియల్ టూర్ విసిట్ ఆర్‌జీయూకేటీ బాసర్




బోధన్ : మార్చి 13 జన సంఘర్షణ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాలూర ఐటీ వెకేషనల్ విద్యార్థులు ఈరోజు ఆర్జీయూకేటీ బాసర్‌ను సందర్శించడం జరిగింది. యూనివర్సిటీలో డిజిటల్ లైబ్రరీ, మోటివేషనల్ సెషన్స్‌లో పాల్గొనడం జరిగింది. కంప్యూటర్ సైన్స్ ఐటి డిపార్ట్మెంట్ శేఖర్ వారు ఐటి సెషన్ను, సైకాలజీ డిపార్ట్మెంట్ శ్రీనివాస మోటివేషన్ సెషన్ను నిర్వహించడం జరిగింది. అట్లాగే అసోసియేట్ విట్టల్ ప్రారంభ ఉపన్యాసం చేసి పిల్లలకు అర్జియుకేటీ బాసర్లో చదువు అవకాశాల గురించి వివరించడం జరిగింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు బాసర త్రిబుల్ ఐటీ గమ్యస్థానం కావాలని వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు.పూర్వ విద్యార్థులు సాధించిన విజయాలు వారు పొందుతున్నటువంటి జీతభత్యాలు, ఎంటర్ ప్రెన్యూస్, సంస్థల గురించి విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు గురించి క్షుణ్ణంగా తెలియజేయడం జరిగింది. ఉపాధ్యాయులు శోభారాణి, అరుణ్ కుమార్ స్వామి, లక్ష్మి ,విఠల్ కాంబ్లే, ఐటీ వెకేషనల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు అక్షయ్ కుమార్ జాదవ్, విద్యార్థిని విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని కల్పించినటువంటి ఆర్జీయూకేటీ విసి గోవర్ధన్, ఓఎస్డి మురళి దర్శన్ అసోసియేట్ డీన్ సిమా విఠల్ కు ధన్యవాదాలు తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హచ్చు

ఖమ్మం సింగరేణి :ప్రతినిధి :(జన సంఘర్షణ)



పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ యువజన కాంగ్రెస్ సింగరేణి మండల అధ్యక్షుడు గుగులోత్ హచ్చు (హర్ష నాయక్) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలను భయంతో కాకుండా ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో బాధ్యతతో రాయాలని సూచించారు. కష్టపడి చదివిన ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో సమయాన్ని సరిగ్గా వినియోగించుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించి దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులందరికీ హృదయపూర్వకంగా “ఆల్ ది బెస్ట్” తెలిపారు. గుగులోత్ హచ్చు (హర్ష నాయక్) మాజీ సర్పంచ్ గుగులోత్ లాలు నాయక్ మనవడిగా, ప్రస్తుతం యువజన కాంగ్రెస్ సింగరేణి మండల అధ్యక్షుడిగా సేవలు అందిస్తున్నారు.

## ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి

◆ రాజీ మార్గమే-రాజ మార్గం

నిజామాబాద్ సిటీ, మార్చి 13. (జన సంఘర్షణ )




చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగ పరచుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..తేది:28-3-2026 నాడు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు. అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కాబట్టి, పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.కోర్టులో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

◆ **పోలీస్ కమీషనర్ వెల్లడి**

నిజాంబాద్ సిటీ, మార్చ్ 13(జన సంఘర్షణ )

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్ సమీపంలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించబడనున్న పదో తరగతి (ఎస్ఎస్సి) పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జిల్లాలోని మొత్తం 144 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (పాత సెక్షన్ 144 సిఆర్పిసి ) అమలులో ఉంటుందని వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా చేరడం నిషేధం. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు లేదా మైకులు, డిజేలతో ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్



అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయబడుతుందని, కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని పోలీస్ కమీషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, నిషేధిత వస్తువులు తీసుకురావడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, విద్యార్థులకు " ఆల్ ది బెస్ట్ " తెలిపారు.


# విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

వర్ని, మార్చి 13 ( జన సంఘర్షణ )




విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని మాదల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాదాల సాంబశివరామ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో వడ్డేపల్లి హైస్కూల్ తో పాటు ఎస్ఎన్పూర్ బాలికల పాఠశాలతో పాటు శ్రీనగర్ పాఠశాల పాత వర్నిలోని ప్రభుత్వ పాఠశాలలో సుమారు 120 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు అనగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో పాటు ఇతర విద్యార్థులకు జామెట్రిక్ కంబక్స్ బాక్సులు, పెన్నులు ,పెన్సిల్లు ఇతర సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని పాఠశాలకు గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పీవీ సుబ్బారావు ,ట్రస్ట్ మేనేజర్ ఠాగూర్, శివ నారాయణ, నగేష్, శివరాజు కోటేశ్వర్, భాస్కర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

# అజంతా ఎక్స్‌ప్రెస్‌ను మన్మాడ్ నుంచి ముంబైకి పొడిగించాలి..


ముంబై తెలంగాణ బహుజన ఫోరం
MUMBAI TELANGANA BAHUJANA FORUM



◆ **రాజ్యరాణి, తపోవన్, వందే భారత్ రైళ్లను నాందేడ్ నుంచి నిజామాబాద్ వరకు పొడిగించాలని ముంబైకర్ల అభ్యర్థన**

నిజామాబాద్ సిటీ, మార్చ్ 13 (జన సంఘర్షణ )

వేసవి సెలవులు వస్తున్నాయి. వలస బ్రతుకులు సాగదీస్తున్న ఉమ్మడి కరీంనగర్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల ప్రజలు తమ స్వగ్రామాలకు వచ్చి వెళుతారు. పరిణామం విపరీతమైన రద్దీ పెరుగుతుంది. కావున అజంతా ఎక్స్‌ప్రెస్ (17063/4)ను మన్మాడ్ నుంచి ముంబైకి పొడిగించడాన్ని పరిగణించమని శుక్రవారం మధ్యాహ్నం నిజామాబాద్ రైల్వే స్టేషన్ మేనేజర్ (అసిస్టెంట్) ని ముంబైకర్లు అభ్యర్థించారు. ఇక ముందు తెల్పుతు ఇది ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎందుకంటె నిజామాబాద్ మీదుగా ముంబైకి కేవలం దేవగిరి రైలు ఒక్కటే ఉండడం మూలాన తమ వలసజీవులకు టిక్కెట్లు దొరకక చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ఆ ట్రైన్ మన్మాడ్ స్టేషన్‌లో దాదాపు 12గంటల పాటు వృదాగ ఉంచడం కన్న ముంబై వరకు పొడిగించడంతో సౌకర్యం కలుగుతుందని విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు. మరోవైపు ముంబై సిటీ నుంచి బయలుదేరే రాజ్యరాణి ఎక్స్ప్రెస్ (17611), తపోవన్ (17618), వందే భారత్ (20705) ఈ 3రైళ్లు నాందేడ్ వరకు వస్తున్నాయి. వాటిని నిజామాబాద్ వరకు పొడిగించాలని ఆ నివేదికలో లిఖించారు. ఐతే అట్టి విజ్ఞప్తిని మీరు రాష్ట్ర, కేంద్ర రైల్వే మంత్రులు, సంబంధిత అధికారుల వరకు తెలియజేయాలని ముంబై తెలంగాణ బహుజన ఫోరం (ఎంటిబిఎఫ్) కన్వీనర్లు తాటికొండ మురళీధర్ పద్మశాలి, మూలనివాసి మాలజీ, ఆర్.దుర్గాప్రసాద్, అరుణ్ కుమార్ పద్మశాలి, మమత మాలజీ కోరారు.

# మాజీ డీజీపీ హెచ్‌జె దొర మృతి

మార్చి 13 జనసంఘర్షణ



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్చే దొర శుక్రవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా కిడ్నీ సమస్యలతో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్న ఆయన, నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

# రేపు పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శుభాకాంక్షలు

ఖమ్మం సింగరేణి ప్రతినిధి :(జన సంఘర్షణ)



రేపటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరికీ గుంపెల్లగూడెం గ్రామ సర్పంచ్ కృష్ణవేణి వీరబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆయన కోరారు. ఇంతకాలం మీరు చేసిన కష్టానికి మంచి ఫలితాలు రావాలని ఆకాంక్షించారు. చదువును ఒత్తిడిగా కాకుండా సరదాగా, ఆనందంగా కొనసాగిస్తూ మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. అలాగే మీ తల్లిదండ్రులు, గురువుల ఆశీస్సులతో మీరు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని సర్పంచ్ కృష్ణవేణి వీరబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. మీ అందరి భవిష్యత్తు బాగు ఉండాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.

# తరుణ్‌కు నివాళులు

బోధన్, మార్చ్ 13(జన సంఘర్షణ )






హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందూరు నగరంలోని శివాజీ నాందేడ్ వాడ శివాజీ చౌక్ లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి ఢిల్లీలో హత్య చేయబడ్డ తరుణ్‌కు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పటేల్ ప్రసాద్ మాట్లాడుతూ హోలీ పండుగ రోజు అనుకోకుండా కొద్దిగా కలర్ పడ్డందుకు తరుణ్ అనే వ్యక్తిని నిర్దాక్షిణ్యంగా కొట్టి చంపడం చాలా బాధాకరం అని అన్నారు. ఈ మధ్య నిరంతరంగా హిందువులపై దాడులు చేస్తూ జీహది గాళ్లు హిందువులని నిర్దాక్షిణ్యంగా చంపేస్తున్నారు. అలాంటివారిపై కఠిన చర్యలు తీసుకొని ఎన్కౌంటర్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కోరారు. మోస్రా గ్రామానికి చెందిన కానిస్టేబుల్ సౌమ్య అనే అమ్మాయిని కూడా జిహాదీ గంజాయి స్మగ్లర్లు నిర్దాక్షిణ్యంగా యాక్సిడెంట్ చేసి చంపేశారు. అలాగే ప్రమోద్ అనే కానిస్టేబుల్ ని కూడా కత్తితో పొడిచి చంపేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎంతో మందిని హిందువులపై గోరాతి ఘోరంగా దాడులు చేస్తూ చంపేస్తున్న ఈ జిహాదీకాళ్లపై ప్రభుత్వాలు కఠిన చర్య తీసుకోవాలి. హిందువులు జాగృతం కావాలి. హిందూ యువకులందరూ కూడా జాగృతం అయి ధర్మ రక్షణలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ జలిగం గోపాల్ బంటురామరాజు బోత్ కిషన్ పిట్ల స్వామి రాహుల్ అరవింద్ మురారి బినయ్ సంజీవ్ పురోహిత్, వంద మంది యువకులు పాల్గొన్నారు.

# బిసి కాలనీ యందు రెండు సిమెంట్ బెంచ్‌లు ఏర్పాటు..

◆ **డాక్టర్ ఎంఏ హకీం హంగర్గ ఎం గ్రామ సర్పంచ్ భాస్కర్ అన్న విన్నపంతో ప్రజల సౌకర్యం కొరకు బిసి కాలనీ యందు రెండు సిమెంట్ బెంచ్‌లు ఏర్పాటు చేశారు**

పోతంగల్ మండల్, మార్చి 13 ( జనసంఘర్షణ )



పొతంగల్ మండల కేంద్రంలో ఈరోజు డాక్టర్ ఎంఏ హకీం హంగర్గ ఎం గ్రామ సర్పంచ్ భాస్కర్ అన్నవిన్నపం ద్వారా ప్రజల సౌకర్యం కొరకు రెండు సిమెంట్ బెంచ్ లు బిసి కాలనీ యందు ఏర్పాటు చేయడం అయినది. అలాగే గ్రామ ప్రజల విన్నపము ద్వారా చైతన్ నగర్ ,వారి గ్రామంలో కూడా రెండు సిమెంట్ వయసులో ఏర్పాటు చేయడం అయినది. చెప్పిన వెంటనే డాక్టర్ ఎం ఏ హకీమ్ ప్రజల సౌకర్యం కొరకు వెంటనే స్పందించి బెంచ్ లు ఏర్పాటు చేయడం ద్వారా హంగర్గ మరియు చేతన్ నగర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసినారు. హకీమ్ కు చాలా చాలా ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**మూడు చింతల పల్లి మున్సిపాలిటీ: మార్చి 13 :**
మేడ్చల్ జిల్లా, మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధి లక్ష్మాపూర్ 3,4,5 వార్డులల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ జే.పవన్ కుమార్ ఆధ్వర్యంలో శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు.వార్డులల్లో రహదారులు,డ్రైనేజీలు,పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పారిశుద్ధ్యం పై ప్రజల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం శానిటేషన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ డస్ట్ బిన్లలో వేయాలని,తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఉష, శనిటేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, మున్సిపల్ చైర్మన్ జాం రవి, కౌన్సిలర్లు నిరాజ్ గౌడ్,చిన్నలచ్చ సరిత శ్రీనివాస్ గౌడ్,కటికల శ్రీవాణి వైద్య



నాథ్,నవీన్ నాయక్, 3,5 వార్డుల కాంగ్రెస్ అధ్యక్షుడు కటికల గోపి,జనరల్ సెక్రటరీ కొమ్ము లక్ష్మణ్, నాయకులు,చిన్నలచ్చ శ్రీనివాస్ గౌడ్,కటికల వైద్యనాథ్,కొంపల్లి బుమేష్ గౌడ్,మాజీ ఎంపిటిసి పారుపల్లి నాగరాజు,మాజీ ఎంపిపి సింగం సత్యనారాయణ,మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, బండి రవీందర్,కీసరి నర్సింహులు, మంద స్వామి,శాడా శావుకరి, చిత్తయ్య గౌడ్,మంగ కృష్ణ గౌడ్,పారుపల్లి జహంగీర్,కీసరి వెంకటేష్,వట్టెం వేణు, బందేల యాదగిరి,కొమ్ము స్వామి మున్సిపల్ సిబ్బంది మంగ నర్సింహులు,తోట ప్రవీణ్ తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తిరుమలనాథ స్వామి కళ్యాణంలో ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య

**బొమ్మలరామారం:**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకడి మామిడి గ్రామంలో నిర్వహించిన శ్రీ తిరుమల నాథ స్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని



దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్కు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. గ్రామ ప్రజలతో కలిసి కళ్యాణోత్సవంలో పాల్గొన్న బిర్లా ఐలయ్య స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోచీకడి మామిడి సర్పంచ్ నాగరాజు ఆలయ చెర్మన్ బలరాం బోయిన్ పల్లి సర్పంచ్ రజిత రమేష్ మల్యాల సర్పంచ్ దొమ్మట రమాదేవి శంకర్ హాజీపూర్ సర్పంచ్ పరిదా శంకరయ్య స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎబివిపి మఖ్తల్ శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పెన్నుల పంపిణీ కార్యక్రమం





**మక్తల్,మార్చ్ 13**
మఖ్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ఎంజేపీ గురుకల లో శుక్రవారం ఏబీవీపీ ఆధ్వ ర్యం లో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పెన్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు వినయ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ రాములు,ఖాజా మోహినుదిన్ సార్ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. అలాగే కష్టపడి చదివి తమ తల్లిదండ్రులు మరియు పాఠశాలకు గర్వకారణంగా నిలవాలని సూచించారు విద్యార్థినులు మంచిగా చదివి ఉన్నత మైన ఫలితాలను సాధించి తల్లిదండ్రులను మరియు పాఠశాలకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో విద్యార్థినులకు ఉపయోగపడే విధంగా 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పెన్స్ అందజేశారు. విద్యార్థిని,విద్యార్థులు ఈ యొక్క కార్యక్రమాన్ని ఆనందంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం,ఏబీవీపీ నాయకులు రంజిత్,ఆనంద్,నాని,కిషోర్,నవీన్,భాను కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మలరామారంలో తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



**మార్చి 13:**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో శుక్రవారం తొలి తెలుగు కవయిత్రి అటుకూరి మొల్ల జయంతి వేడుకలను స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె తెలుగు సాహిత్యానికి చేసిన సేవలను స్మరించుకుంటూ పలువురు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం సర్పంచ్ ఉమాదేవి మల్యాల గ్రామ సర్పంచ్ దొమ్మాట రమాదేవి, శంకర్, మైసిరెడిపల్లి రామ్ రెడ్డి మల్లేష్, బాలనర్సింహ, హాజిపూర్ బేతల బాలరాజు, జంగయ్య, బొమ్మలరామారం మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# భయం వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయండి

- ప్రణాళికబద్ధంగా చదివితే విజయం మీ వైపే
- శాంతినికేతన్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నుల పంపిణీ

**మక్తల్,మార్చ్ 13**
ప్రణాళిక బద్ధంగా చదివిన ఏ విద్యార్థి అయినా విజయం వైపు నడపగలరు, భయం వీడి ఆత్మవిశ్వాసంతో నిర్భయంగా పరీక్షలు రాస్తే విజయం మీ వైపే ఉంటుందని 16 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఆలుకూరి పావని పదవ తరగతి



విద్యార్థులకు సూచించారు. శుక్రవా రం నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని ఎల్బీ నగర్ వీధిలోగల శాంతినికేతన్ గ్రామ హైస్కూల్లో టెన్త్ క్లాస్ విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం పరీక్షలు రా సింది ప్యాడ్స్ పెన్ను అందించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న 16 వార్డు కౌన్సిలర్ ఆల్కూరి పావని విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సంవత్సరాంతం చదివిన సబ్జెక్టులు ఎన్నో పరీక్షలు రాసిన మీరు రేపు జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో భయం ఎందుకని ఆమె విద్యార్థులలో మానసిక ఉల్లాసం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు. భయపడితే దీనిని సాధించలేమని మనము చేసే పనులకు మన ప్రణాళికకు భయమే దూరం కావాలని ఆమె అన్నారు. రేపు జరగబోయే 10వ తరగతి పరీక్షల్లో ఏ విద్యార్థి కూడా తొందరపాటు పడవద్దని సంయమనం పాటిస్తూ పరీక్ష హాల్లోకి వెళ్లిన వెంబడే చక్కగా ప్రశ్నపత్రాన్ని చదువుతూ తమకు వచ్చిన వాటిని టిక్ చేసుకుని చక్కగా రాయవలసిందిగా సూచించారు. మన పాఠశాలలో ఉపాధ్యాయులు నిర్వహించే పరీక్షలు కన్నా పదవ తరగతి బోర్డు పరీక్షలు ఏమి గొప్ప కావని అందుకే మీరందరూ ఆ పడమటి ఆంజనేయ స్వామి కృపాకటాక్షాలతో పరీక్షలు చక్కగా రాస్తారని మంచి మాటలతో ఉత్తీర్ణులు అవుతారని తాను ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు కౌన్సిలర్ అల్కోరి పావని అన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవికుమార్ మాజీ ఎం.పి.టి.సి. లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాం బిన్ ఉమర్, అంజయ్య ఆచారి, పాఠశాల కరస్పాండెంట్ రోహిణి మేడం, సీనియర్ ఉపాధ్యాయులు బ్రహ్మానందం సార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పి.ఇ. టి. అమ్రేష్ సార్, ఇందిరా మేడం, వెంకటేష్ సార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన కార్యక్రమం




**మేడ్చల్--మల్కాజిగిరి, మార్చి 13:**
మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణపై అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు వివరించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీలలో వార్డుల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపాలిటీ చైర్పర్సన్ కమటం శిరీష, వైస్ చైర్పర్సన్ మాలతి, అలియాబాద్ కమిషనర్ చంద్రశేఖర్, ఆర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు వెంకటేష్, మౌనిక, దీప, వనజ, స్వప్న, గణేష్, యూసుఫ్ బాబా, వనజ, సుధాకర్ రెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
13 మార్చి 2026

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయించాలి

- మంత్రి వాకిటి శ్రీహరి పీఏకి వినతి పత్రం అందజేసిన ఆశ కార్యకర్తలు






**మక్తల్, మార్చ్ 13**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం 18 వేల రూపాయలను వెంటనే అమలు చేయాలని, ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రకటించాలని కోరుతూ సిఐటియు జిల్లా అధ్యక్షులు సి ఆర్ గోవింద్ రాజ్ సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్ తెలంగాణ ఆశ వర్కర్స్ అండ్ యూనియన్ జిల్లా నాయకులు గౌరమ్మ గోవిందమ్మ అధ్యక్షులు పశుసంవర్ధక క్రీడలు మరియు యువజనుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారిని కోరుతూ మంత్రి పీకు వినతిపత్రం సమర్పించారు . శుక్రవారం మక్తల్ మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ చౌక్ మీదుగా మంత్రి ఇంటి దగ్గరకు ర్యాలీ చేరుకొని మంత్రి పిఏ తిమ్మప్పకి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవిందరాజు మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఎన్ హెచ్ ఎం కు సరిపడా నిధులు కేటాయించాలని. పెండింగ్ లో ఉన్న జనవరి ,ఫిబ్రవరి రెండు నెలల పారితోష్కాలను వెంటనే చెల్లించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలు నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికలు ఉన్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలు అందించారని తెలిపారు. ఆశా కార్యకర్తల యొక్క సేవలను గుర్తించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ )ఆరోగ్య కార్యకర్తలను గ్లోబల్ లీడర్స్ గా అవార్డునందించిందని తెలిపారు. అనేక సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలకు చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం పక్కా రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో మాదిరిగా ఫిక్స్ వేతనం ఇప్పటివరకు చేయలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశలకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేస్తామన్న హామీ నేటికీ నెరవేరలేదన్నారు .రూ.50 లక్షల ఇన్సూరెన్స్ రూ.5 వేల మట్టి ఖర్చులు ,రిటర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినప్పటికీ అవి హామీలుగానే మిగిలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆశ యూనియన్ నాయకులు గోవిందమ్మ, అమీనా బేగం, యశోద, ఇందిరా, పద్మ, గౌరమ్మ, సుజాత, లక్ష్మి, ఎస్ పార్వతమ్మ, వెంకటలక్ష్మి, మంజుల, శారద, అనిత, సావిత్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్లో మొల్ల జయంతి ఉత్సవాలు



**బీబీనగర్ మార్చి 13**

బీబీనగర్: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో తెలుగు తొలి కవయిత్రి అయిన అటుకూరి మొల్ల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల కుమ్మర సంఘం నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీబీనగర్ పట్టణ కుమ్మర సంఘం అధ్యక్షుడు దేవరుప్పుల కుమారస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించామని సంఘం నాయకులు తెలిపారు. బీబీనగర్ పట్టణంలోని పోచంపల్లి రోడ్డు చౌరస్తా వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని కుమ్మర సంఘం కమిటీ సభ్యులు దేవరుప్పుల రాంచెంద్రయ్య, దేవరుప్పుల రమేష్, కొలిచేలిమ రమేష్, కొలిచేలిమ బాలరాజు, కొలిచేలిమ రాము, దేవరుప్పుల శ్రీకాంత్, నెలూట్ల బాలకృష్ణ, కొలిచేలిమ శేఖర్, నెలూట్ల లక్ష్మి తదితర నాయకులు, యువకులు, మహిళలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాష్ట్రస్థాయి అత్యధిక పోటీలో సత్తా చాటిన మక్తల్ విద్యార్థులు .

- వినోద్, రామాంజనేయులును అభినందించిన కోచ్ జగదీష్ కుమార్




**మక్తల్,మార్చ్ 13**

ఈనెల 9 వ తేదీన నారాయణపేట లో నిర్వహించిన రాష్టస్తాయి అథ్లెటిక్స్ పోటీల ఎంపిక లో మక్తల్ మహాత్మా జ్యోతి రావు పూలె ఓల్డ్ స్కూల్ విద్యార్థులు అండర్ 14 బాలుర విభాగంలో వినోద్ 100 మీటర్ల పరుగు లో అండర్ 20 బాలుర విభాగంలో రామాంజనేయులు 100 మీటర్ల పరుగులో ప్రతిభ కనబరిచి ఈనెల 15 వ తేదీ వరంగలో జరగబోయే 3 వ క్రానివల్ రాష్ట్ర స్తాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కే.హేన్రీ విలేకరులకు తెలియజేశారు.. వీరికి ఉచితంగా అథ్లెటిక్స్ లో శిక్షణ ఇస్తున్న ఈనాడు లక్ష్య కోచ్ జగదీశ్ గారికి మా పాఠశాల తరపున అభినందనలు తెలియజేస్తూ మునుముందు కూడా క్రీడాలకు మేము ప్రోత్సహం అందిస్తామని తెలిపారు.ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఆవరణంలో ఘనంగా సన్మానం చెయ్యడం జరిగింది.. ఈకార్యక్రమంలో ఏటీపీ నల్లారెడ్డి, వార్డెన్ రాఘవ చారీ , క్లాస్ టీచర్ రాజేశ్వరి. పి ఈ టి శిల్ప పాల్గొన్నారు....

# ఆలేరులో ఆర్టిఏ అధికారుల ఆకస్మిక తనిఖీలు..



**యాదాద్రి భువనగిరి జిల్లా:**

**మార్చి 13/ఆలేరు:**

మోటార్ వాహనాల చట్టానికి విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలపై ఆర్టిఏ అధికారులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారిపై శుక్రవారం రోజున ఆర్టీఏ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా రవాణా అధికారి సాయి కృష్ణ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఆర్టిఏ అధికారులు తెలిపారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 5 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేశామన్నారు. టాక్సీ, ఫిట్నెస్,ఇన్సూరెన్స్,సర్టిఫికెట్లను వాహనాల వెంట పెట్టుకోవాలని వాహనదారులకు సూచించారు. ప్రతి వాహన దారులు టాక్స్ కట్టాలని,అధిక లోడ్ తో వాహనాలు నడుపవద్దని కోరారు. నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మేడ్చల్లో శనివారం జనసేన జెండా ఆవిష్కరణ

**మేడ్చల్, మార్చి 13:**

మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ పట్ట ణంలోని వినాయకనగర్-2లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. మేడ్చల్--మల్కా జ్గిరి కోఆర్డినేటర్ నిమ్మకాయల పెద్దిరా జు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మార్చి 14న శనివారం ఉదయం 10:00 గం టలకు వినాయకనగర్-2లోని ఆకాంక్ష బాయ్స్ & గర్ల్స్ హాస్టల్స్ సముదా యంలో, రేణుక ఎల్లమ్మతల్లి ఆలయం సమీపంలో జరగనుంది. ఈ కార్యక్రమా నికి జనసేన పార్టీకి చెందిన జనసైని కులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.




Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co